


# మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోకండి
# విద్యుత్ వినియోగదారుల సేవాకేంద్రాలనే ఆశ్రయించండి

మధ్యవర్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ఏరూపంలోనైనా సంప్రదిస్తారు...అప్రమత్తంగా ఉండండి.విద్యుత్ కనెక్షన్ కావాలన్న ... విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలన్నా మా వినియోగదారుల సేవాకేంద్రాలను సంప్రదించండి. మధ్యవర్తులు మిమ్మల్ని ఆకట్టుకుని ఎలా మోసం చేస్తారో...ఏపీఈపీడీసీఎల్ ఏ రకంగా మీకు సాయంచేస్తుందో చూడండి.

## సంప్రదిస్తేచాలు... మీ 'పని' అయి'పోతుంది'

### ...మీ బద్దకమే మా బలం



హాయ్ ... కాలుకదపకుండా విద్యుత్ శాఖలో పనులు చేయాలా ? అయితే సంప్రదించండి...మీ పనైపోతుంది. నేను విద్యుత్ సేవా కేంద్రాలు..విద్యుత్ కార్యాలయల వద్ద సంచరిస్తుంటాను. నన్ను సంప్రదిస్తే ...కాస్త మీ జేబుకుబరువైనా సులభంగా పనిచేసిపెడతాను. మీ పనిపై అన్ని కార్యాలయాలకు తిరగాలికాబట్టి చెల్లించాల్సిన వాటికంటే సర్వీసు చార్జీలు అదనంగా వసూలుచేస్తాను. రసీదులు బిల్లులు అడగవద్దు.. అడిగినా ఇవ్వను మరి. ఆలస్యం అయిందని అనవద్దు మీలాంటి ఎందరో బద్దకస్తులు క్యూలో ఉన్నారు మరి. పని తొందరగా అవ్వాలంటే మరికొంత అదనపు చార్జీలు చెల్లించాలి. మీ ఇంటికి వచ్చే విద్యుత్ అధికారులకు చెల్లించడానికి అక్కడి కార్యాలయాల్లో మేనేజ్ చేయడానికి వెళ్లాలి. అక్కడ కొంత చెల్లించాలి. అప్పుడే మీ పని తొందరగా జరుగుతుంది. మీ ఇంటికి విద్యుత్ కనెక్షన్ వేయడానికి స్థానికంగా ఫోల్స్ వేయడానికి అంచనాలు రూపొందించడానికి మరింత సొమ్ము అవసరం. అడిగిన వెంటనే నాకు ఇవ్వాల్సిందే. నాకు ఇచ్చే సొమ్ము అంతా డిపార్డుమెంటువారికి లంచాలు ఇచ్చినట్టు ప్రచారం చేస్తాను.



మీ.... **బ్రోకర్ బోగయ్య,** ఎస్.ఎస్.సి., (ఫెయిల్) ,
విద్యుత్ పనులుచేసే మీడియేటర్

## సందర్శిస్తే చాలు... మీ విద్యుత్ పనులు పూర్తి

### ... మీ రాక మాకు ఆనందదాయకం





ప్రియమైన విద్యుత్ వినియోగదారులకు....సర్వదా సేవలు అందించడానికి మేం సిద్దంగా ఉన్నాం. కష్టం అనుకోకుండా కాలు కదిపి మా దగ్గరికి వచ్చినా మా విద్యుత్‌కాల్ సెంటర్ ఫోన్ 155333 సంప్రదించినా పనిచేయడానికి మేమున్నాం. మా సిబ్బంది విద్యుత్ సమస్యల పరిష్కారంలో సౌకర్యాలు పొందడంలో పూర్తిగా సహకరిస్తారు తగిన సూచనలు సలహాలు ఇస్తారు. ఎవరికి ఎలాంటి అదనపు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. నిర్ధేసిత రుసుం సంస్థ పేరు మీద డిడి లేదా చెక్కు రూపంలో చెల్లిస్తేచాలు. మా దగ్గర తీసుకున్న దరఖాస్తులకు చెల్లించిన నగదుకు తగిన రసీదులు ఇస్తాం. మీ పనులు విద్యుత్ శాఖ పౌరసేవల పట్టిక నియమ నిబందనలు ప్రకారం నియమిత కాలంలో చేయబడతాయి. ఎవరికి లంచాలు చెల్లించాల్సిన పనికాని కలవాల్సిన అవసరం కాని లేదు.

మీ.... **సదా సేవయ్య,** ఎం.బి.ఏ.,
ఏపీఈపీడీసీఎల్ వినియోగదారుల సేవా కేంద్రం.

**వినియోగదారుల సేవలకోసం**
**365 రోజులు 24 గంటలు**
**అందుబాటులో ఉండే 155333**
**విద్యుత్ కాల్ సెంటర్‌ను సంప్రదించండి.**

APEPDCL
ఏపీఈపీడీసీఎల్

**Eastern Power**
**Distribution Company of A.P. Ltd**
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ


P&T Colony, Seethammadhara, Visakhapatnam - 530 013. Tel : 0891 2582110


వినియోగదారుల సేవలు అందించడంలో ఎలాంటి అసౌకర్యం కలిగినా సంప్రదించాల్సిన చిరునామా


**జనరల్ మేనేజర్ వినియోగదారుల సేవలు**
ఉడా భవనం, ఏ-బ్లాక్, 2 వ అంతస్తు, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
ఫోన్ నెంబరు : 94408 14206
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సెల్ నెంబరు : 9440812456, 94408 14378
సీఎండీ ఈ మెయిల్ :cmdfeedback@apeasternpower.com
visit us at : www.apeasternpower.com